# LEARNING OUTCOMES
# అభ్యసన ఫలితాలు – ఏడవ తరగతి
## తెలుగు మీడియం

BEST SOCIAL TEACHER

**సాంఘిక శాస్త్రం సమున్నతం**

FOR LATEST UPDATES IN SOCIAL STUDIES LOG ON TO
https://www.bestsocialteacher.com/


**Prepared by**

**KSV KRISHNA REDDY,**

**GHM, ZPHS, GANTI, EGDt.**

**ADMIN : BEST SOCIAL TEACHER**
**WHATSAAP GROUP**

**9492146689**




# ప్రాథమికోన్నత స్థాయి లో అభ్యసన ఫలితాలు

**పరిచయం:**

ప్రాథమికోన్నత స్థాయిలో సాంఘికశాస్త్ర బోధన యొక్క ప్రాథమిక లక్ష్యం. విద్యార్థులు తమ చుట్టూ ఉన్న సామాజిక ఆవరణాన్ని వివిధ కోణాల్లోంచి విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకునేలా చేయడమే. వివిధ సమాజాలు, ప్రాంతాలు, సంస్కృతులకు చెందిన ప్రజలు, వారి కార్యకలాపాలలోని వైవిధ్యం గురించి అభ్యాసకులు గమనిస్తారు. అర్థం చేసుకుంటారు. కరుణ సహానుభూతి, నమ్మకము, శాంతి, సహకారం, సామాజిక న్యాయం, పర్యావరణ పరిరక్షణ వంటి ముఖ్యమైన మానవ విలువలను పెంపొందించడంలో సాంఘికశాస్త్రాల పాత్ర అత్యంత ముఖ్యమైనది.

అభ్యాసకులు తమ గురించి, తమ కుటుంబం గురించి, తమ సాంఘిక ఆవరణం వివిధ భౌగోళిక, చారిత్రక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ అంశాలతో జరిపే చర్య – ప్రతిచర్యల గురించి గ్రహించాలి. పరిణామక్రమంలో పరస్పర ఆధారితాలైన ఈ అంశాలన్నీ ఏవిధంగా మారుతూ వచ్చాయో తెలుసుకోవాలి. వివిధ సామాజిక అంశాలపట్ల అవసరమైన స్పృహను, అవగాహనను పెంపొందించడానికి ఇది వారికి ఎంతగానో తోడ్పడుతుంది. వివిధ సాంఘిక నైపుణ్యాలను సమకూరుస్తుంది.

**సూచిత బోధనా ప్రక్రియలు**

- ✷ రిలీఫ్ మ్యాప్‌లు, అట్లాస్, చార్ట్‌ల ద్వారా కాంటూరు రేఖలు, భౌతిక పటాలు అవగాహనను చేసుకుంటాడు.
- ✷ ఎ.పి.నదులు – మ్యాప్, వరదల, ఫోటోస్ ద్వారా వివరణ
- ✷ చెరువుల సందర్శన ద్వారా చెరువుల ఆవశ్యకతను తెలియజేయడం
- ✷ చేపలు పట్టే కార్మికుని పిలిపించి వారి జీవనపరిస్థితుల పై ప్రశ్నావళి ద్వారా బోధన
- ✷ బుట్టలు, చేనేత వస్త్రాలను తీసుకొని వచ్చి ప్రత్యక్షంగా చూపిస్తూ బోధన
- ✷ పటాలు, చిత్రాలు, దృశ్యశ్రవణ పరికరాల ద్వారా రుద్రమదేవి, అక్బర్, శ్రీకృష్ణదేవరాయల గొప్పతనాన్ని తెలియజేయడం
- ✷ ఏకపాత్రాభినయం ద్వారా అక్బర్ గొప్పతనం, వివరణ
- ✷ పాఠ్యభాగంలోని చిత్రాలు, ఇండియా మ్యాప్, ఫోటోస్, చార్ట్స్ ద్వారా కృత్యాధారణ పద్ధతిలో బోధన
- ✷ స్వతంత్ర్యోద్యమ నాయకుల పటాలు, ఫోటోలు ద్వారా దేశభక్తిని పెంపొందింపజేయడం.
- ✷ యం.ఆర్.ఓ. ఆఫీస్, బ్యాంక్ సందర్శన ద్వారా బోధన
- ✷ మాదిరి ఎన్నికల ద్వారా రాష్ట్రప్రభుత్వ ఏర్పాటు, శాసనాలు తయారీ పై అవగాహన
- ✷ కట్టడాలు–రాజుల ఫోటోల సేకరణ ద్వారా బోధన.
- ✷ జట్టు కృత్యాలు, మైండ్ మ్యాపింగ్, చార్ట్‌ల ద్వారా, కాగితం తయారీదారులు, సముద్ర చలనాలు – రకాలు – సముద్రంఉపరితలం పై అవగాహన కల్గించడం
- ✷ డా॥ బి.ఆర్. అంబేద్కర్ నాటకీకరణ ద్వారా కుల వివక్ష, నిర్మూలన, సమానత్వ సాధనాల కృషి చేసిన వారి గురించి వివరణ
- ✷ ఫోటో, భక్తిపాటలు, చిత్రాలు ద్వారా కబీర్, మీరాబాయి, గోపన్న కథల ద్వారా వారి భక్తిమార్గాలపై అవగాహన కల్గించడం.

**అభ్యసన ఫలితాలు (అధ్యాపకులు)**

**విషయావగాహన**

- ✷ భౌతిక పటాలు, కాంటూరు రేఖలు (సమతలరేఖలు) వివరించగలడు.
- ✷ సముద్ర ఉపరితలం, సముద్ర చలనాల రకాలు వివరించగలడు.
- ✷ యూరప్, ఆఫ్రికా ఖండం యొక్క ఉనికి, నైసర్గిక స్వరూపం, శీతోష్ణస్థితి వ్యవసాయం, ప్రజల జీవన విధానాలలు వివరిస్తూ, పోల్చగలడు.
- ✷ బుట్టలు అల్లేవారి జీవన విధానంతో, చేనేత కార్మికుల జీవన విధానాన్ని వివరిస్తాడు.
- ✷ పారిశ్రామిక విప్లవం నాటి కార్మికుల జీవన విధానం, పనివిధానాలతో ప్రస్తుత కార్మికుల జీవన విధానం, పని విధానాలతో పోల్చుతారు.
- ✷ కాగితం తయారీ విధానంలోని వివిధ దశలను వివరిస్తాడు.
- ✷ భారతదేశంలోని బ్రిటీషు సామ్రాజ్య స్థాపనకు దారితీసిన పరిస్థితులు, కారణాలు వివరిస్తాడు.
- ✷ ప్రభుత్వం ఏర్పాటు, చట్టాలు చేయడం, శాసన సభలో చర్చ ఏవిధంగా జరుగుతుందో వివరిస్తాడు.

**చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం**

- ✷ చెరువుల ఆవశ్యకత గురించి వ్యాఖ్యానిస్తాడు.
- ✷ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ రవాణా వ్యవస్థల అభివృద్ధికి గల సంబంధం తన అభిప్రాయాన్ని తెల్పుతాడు.
- ✷ జిల్లా, మండల స్థాయిలలో చట్టాల అమలు జరుగుతున్న తీరు పై వ్యాఖ్యానిస్తాడు.

**సమాచార నైపుణ్యాలు**

- ✷ ముఖ్యమైన మొగల్ చక్రవర్తుల పరిపాలనా కాలం – దండయాత్రలు – సంఘటనలు కాల పట్టికను తయారుచేస్తాడు.

https://www.bestsocialteacher.com/

- ✷ భారతదేశంలో / ఆంధ్రప్రదేశ్‌లో గొప్ప కట్టడాలు నిర్మించిన రాజుల సమాచారాన్ని సేకరిస్తాడు. నూతన సంస్కృతుల ఆవిర్భావాన్ని గుర్తిస్తాడు.

**సమకాలిన అంశాల పై ప్రతిస్పందన**

- ✷ నేటి సమాజంలో భూగర్భజల వనరుల అక్రమ వినియోగాన్ని ప్రశ్నిస్తాడు.
- ✷ సమకాలినంలో చేపలు పట్టే వారి జీవన విధానం పై ప్రతిస్పందిస్తాడు.
- ✷ ప్రస్తుతం శ్వాశ్వత కార్మికుని జీవన విధానాన్ని – దినసరి వేతన కూలీ జీవనవిధానాన్ని పోలుస్తాడు. కార్మికుల హక్కుల గురించి తెలుసుకుంటాడు.
- ✷ **పట నైపుణ్యాలు**
- ✷ వివిధ ప్రాంతాల ఎత్తులను, దూరాలను పటం సహాయంతో చదువుతాడు.
- ✷ ఆంధ్రప్రదేశ్ నదులను పటంలో గుర్తిస్తాడు.
- ✷ యూరప్,ఆఫ్రికా ఖండం అవుట్‌లైన్ పటాలలో ముఖ్యమైన దేశాలను గుర్తిస్తాడు.
- ✷ ఆధునిక భారతదేశ పటంలో చోళా, విజయనగర, కాకతీయ, మొగల్ సామ్రాజ్యాలు విస్తరించిన ప్రాంతాలను గుర్తించగలుగుతాడు.
- ✷ **ప్రశంశ – అభినందన**
- ✷ రాణీ రుద్రమదేవి, శ్రీకృష్ణదేవరాయల, అక్బర్‌ల గొప్పతనాన్ని పరిపాలనా విధానాన్ని ప్రశంసిస్తాడు.
- ✷ కుల వివక్ష నిర్మూలనకు, సమానత్వ సాధనకై పోరాడిన నాయకుల పోరాడాలను అభినందిస్తాడు. ఉదా॥ డా. బి. ఆర్. అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయిపూలే.
- ✷ దైవ సంబంధ భక్తిమార్గాలను తెలియజేసిన బసవన్న, కంచర్లగోపన్న, మీరాబాయి, కబీర్‌ల కృషిని ప్రశంసిస్తాడు.

# BEST SOCIAL TEACHER WHATSAPP GROUP

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు నియమాలు

- పాఠశాల సమయంలో బెస్ట్ సోషల్ టీచర్ గ్రూపులో పోస్టులు చేయరాదు.
- గ్రూపులో వ్యక్తిగత చాటింగ్ చేయరాదు. అసంబద్ధ స్టిక్కర్లు పంపరాదు. (మీరు వ్యక్తిగత సెలవులో ఉన్నప్పటికీ పాఠశాల పనివేళలలో గ్రూపులో పోస్టింగ్స్ చేయరాదు)
- మన గ్రూపు సాంఘిక శాస్త్ర విషయచర్చకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో మాత్రమే ఏర్పరచబడినది. ఇతర సబ్జక్టులవారిని చేర్చమని కోరరాదు. చేర్చరాదు.
- గ్రూపులో చేరదలచుకున్నవారు అడ్మిన్ వాట్సాప్ నెంబరుకు మాత్రమే తమ వివరములను (పేరు, పనిచేసే పాఠశాల, మండలం, జిల్లా) వాట్సాప్ సందేశం రూపంలో పంపవలెను. గ్రూపులో యాడింగ్ రిక్వెస్టు పంపరాదు. ఉపాధ్యాయినిలను వారి వ్యక్తిగత సమ్మతి లేకుండా గ్రూపులో చేర్చలేము.
- అడ్మిన్ నెంబరు 9492146689 ను మీ ఫోన్ కాంటాక్ట్ లలో సేవ్ చేసుకొనవలెను. (ముఖ్యమైన సందేశములు మీకు వ్యక్తిగతంగా పంపే నిమిత్తం.)
- గ్రూపు సభ్యులందరూ తాము సబ్జక్టులో తయారు చేసిన లేదా సేకరించిన అంశములను గ్రూపు సభ్యులతో పంచుకోవాలి. కేవలం స్వీకర్తలుగా ఉండరాదు.
- గుడ్మార్నింగ్, పండుగ శుభాకాంక్షలు, వ్యక్తిగత ఫోటోలు వంటివి గ్రూపులో పంపరాదు.
- వ్యక్తిగత దూషణలకు దిగరాదు. వ్యర్ధ వాదనలు చేయరాదు.
- మీవంతుగా సబ్జెక్టు పరంగా మీ పాఠశాలలో చేసిన ఏ విషయమునైననూ పంచవచ్చు.
- సబ్జెక్టు విషయములు తప్ప ఇతర విషయములు ఏవీ పోస్టు చేయరాదు.
- యూనియన్ మెసేజ్లు, అడ్వర్టైజ్ మెంట్లు, మూఢనమ్మకాలు గ్రూపులో పంచరాదు.
- సబ్జెక్టు సందేహములు మాత్రమే పోస్టు చేయవలెను. సబ్జక్టులో సందేహములను నిష్ణాతులైన సభ్యులెవరైనా నివృత్తి చేయవచ్చు. కేవలం అడ్మిన్ మాత్రమే స్పందించాల్సిన పనిలేదు.
- వివిధ మతాలు, కులాలు, రాజకీయ పార్టీలను కించపరిచేలా మరియు ప్రభుత్వ విధానాలను, నాయకులను విమర్శిస్తూ సందేశాలు, వ్యాఖ్యలు చేయరాదు. ఇతరులు పంపే ఫార్వార్డింగ్ మెసేజ్లు సరైనవో కావో తెలియకుండా మన గ్రూపులో ఫార్వార్డ్ చేయరాదు.
- సబ్జెక్టుకు సంబంధించి మీరు గ్రూపులో షేర్ చేసే ప్రతీ ఫోటోకు, వీడియోకు వివరణ చేర్చవలెను.
- గ్రూపు నియమాలు పాటించని వారిని వెంటనే తొలగించుట జరుగును. దీనిపై అడ్మిన్ దే తుది నిర్ణయం. మీరు వాట్సాప్ నెంబరు మార్చుకున్నప్పుడు, గ్రూపును విడిచేటప్పుడు అడ్మిన్ కు తెలియపరచవలెను. లేనట్లయితే మరలా చేర్చే అవకాశాన్ని కోల్పోతారు. పదవీ విరమణ పొందే వారు అడ్మిన్ కు తెలియపరిచి వైదొలగాలి. మరలా చేర్చకుండా ఉండేందుకు.

https://www.bestsocialteacher.com/

**FOR LATEST UPDATES IN SOCIAL STUDIES JOIN IN**

**BEST SOCIAL TEACHER**

**WHATSAPP GROUP**

సాంఘిక శాస్త్రం సమున్నతం

TO JOIN IN GROUP SEND YOUR DETAILS TO

**GROUP ADMIN**

**KSV KRISHNA REDDY, GHM,**

**ZPHS, GANTI, EAST GODAVARI**

**ADMIN NO. 9492146689.**

